క్లుప్తంగా

ఓటరు జాబితాపై సమావేశం

కల్వకుర్తిరూరల్: మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటరు జాబితాపై మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. మండలంలో 385 ఓట్లు పెరిగాయని, ఓటర్ల సంఖ్య 31287కు చేరుకుందని ఎంపీడీఓ వెంకట్రాములు నాయకులకు వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు సురేందర్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

యూనిఫాంల పంపిణీ

కోడేరు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫాంలను ప్రిన్సిపాల్ రాఘవేంద్ర మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి రాజ్యాంగం ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, రాఘవేంద్రశర్మ, బాలచంద్రుడు, అంజలయ్య, ఉస్మాన్, పద్మ, ఉదయ్‌శ్రీ, రాణి, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిక్షనరీలు..

అచ్చంపేట రూరల్: మండలంలోని బొమ్మనపల్లి ఎంపీహెచ్‌ఎస్ విద్యార్థులకు మంగళవారం క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో 100 ఆంగ్ల డిక్షనరీలను పంపిణీ చేశారు. క్లాస్‌మేట్ క్లబ్ జిల్లా బాధ్యుడు గోపాల్‌నాయక్, హెచ్‌ఎం బాలస్వామి, మోతిరామ్, జ్యోతిలాల్, దాకులాల్, బిక్కులాల్, చందు, తిరుపతయ్య, రేణుక, జయప్రద, సువర్ణ, శ్రీనివాసులు, సాయిబాబు, తిరుపతయ్య, నిరంజన్‌పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం

పెద్దకొత్తపల్లి: ఇటీవల బదిలీ అయిన ఎంఈఓ చంద్రుడుని మంగళవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయులు, ప్రస్తుత ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు సన్మానించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీశైలం, జియావుద్దీన్, మహేష్‌బాబు, శివలింగం, స్వామి, ఈశ్వర్, రాము, రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈగా బాధ్యతల స్వీకరణ

తిమ్మాజిపేట: మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా ప్రవీణ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో స్టోర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం ప్రమోషన్‌పై ఏఈగా మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు.

వేదిక నిర్మాణానికి ఆర్థికసాయం

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని ఎండబెట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో వేదిక నిర్మాణానికి మంగళవారం స్వర్గీయులు వంగ సక్కుబాయ్, ఆనందగౌడ్ జ్ఞాపకార్థం ఆ కుటుంబ సభ్యులు రూ.58 వేలు ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వేణుగోపాల్, ఉపాధ్యాయులు మద్దిలేటి, శ్రీనివాసులు, శిరీష, మాధవరెడ్డి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

తాడూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే పోటీలలో అండర్– 17 విభాగంలో మండలానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థి యార అరవింద్ సిల్వర్ మెడల్ సాధించారు. రాష్ట్ర స్థాయిలో గోదావరి రామగుండంలో నిర్వహించే పోటీలకు ఎంపికయ్యాడు. మంగళవారం పాఠశాలలో హెచ్‌ఎం అనీల్‌కుమార్‌రెడ్డి, గ్రామస్తులు చంద మల్లయ్య, రమేష్, మాస్టర్ ఎర్రోళ్ల వెంకటస్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

మంత్రి పదవి కోసమే ఎమ్మెల్యే ఆరాటం

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎమ్మెల్యే వెంకట్‌స్వామి మంత్రి పదవి కోసం మాలల ఉద్యమం చేస్తున్నారని మాదిగ జేఏసీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వంగూరు జయశంకర్ ఆరోపించారు. మంగళవారం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక దేవకి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 28న మహబూబ్‌నగర్, మక్తల్, దేవరకద్రలలో పిడమర్తి రవి ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యచరణ సమావేశాలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మంతటి హుస్సేన్, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతపై డ్రైవర్లకు అవగాహన

దోమలపెంట: భూగర్భ కేంద్రంలో అద్దె(కిరాయి) వాహనాల డ్రైవర్లకు భద్రతపై మంగళవారం కేంద్రం సేఫ్టీ డీఈ శ్రీకుమార్‌గౌడ్, ఏడీఈ రాము అవగాహన కల్పించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వాహన కండీషన్ ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డ్రైవర్లు, సిబ్బంది ఉన్నారు.





కల్వకుర్తిలో మాట్లాడుతున్న జడ్జి శ్రీదేవి



ఈగలపెంటలో..



పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి ఉన్నత పాఠశాలలో..

రాజ్యాంగంతోనే సమాన హక్కులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. నాగర్‌కర్నూల్‌లో మాల మహనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రాజ్యాంగంతోనే అందరికి సమాన హక్కులు అందుతున్నాయన్నారు. బీఆర్ అంబేద్కర్‌స్ఫూర్తితో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. తిమ్మాజిపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొల్లాపూర్, ఉప్పునుంతల, తాడూరు, తెలకపల్లి, పెద్దకొత్తపల్లి, కల్వకుర్తి, కోడేరు, అమ్రాబాద్, దోమలపెంట, లింగాల, ఊర్కొండ, వెల్దండలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.



తిమ్మాజిపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



తెలకపల్లిలో



నాగర్‌కర్నూల్‌లో



కోడేరు మండలం ఎత్తంలో..

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



మార్చాలలో అంగన్‌వాడీ కేంద్రానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిరూరల్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని మార్చాలలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రానికి భూమి పూజ చేశారు. గ్రామాభివృద్ధిపై గ్రామస్తులతో చర్చించారు. కార్యక్రమంలో డీఈ స్వర్ణలత, ఎంపీడీఓ వెంకట్రాములు, నాయకులు ఆనంద్‌కుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జంగయ్యగౌడ్, నిజాముద్దీన్, జలాల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం

వెల్దండ: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చౌదర్‌పల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హమీ పథకంలో భాగంగా రూ.20లక్షల నిధులతో పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ఇటివల మృతి చెందిన శ్రీశైలం కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలోమండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, విజయ్‌కుమార్‌రెడ్డి. సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్‌ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలం



నాగర్‌కర్నూల్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: రైతుల సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య విమర్శించారు. మంగళవారం వివిధ రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. అదేవిధంగా సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కోళ్ల యేసయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు మారేడు శివశంకర్, కిరణ్‌కుమార్, నాయకులు కృష్ణాజి, బాలమురళీకృష్ణ, రవీందర్, వెంకటస్వామి, ఆంజనేయులు శ్రీనివాసులు, నర్సింహ, వెంకటేష్, పాదిల రామయ్య, అశోక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో సీపీఎం, సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు మల్లయ్య, కిసాన్‌సంగ్ రాష్ట్ర నాయకుడు కిషోర్‌లు మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర ఇవ్వడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రైతులకు రూ.10 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న వరి, పత్తి, ఇతర పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, రాములు, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో అధికారుల తనిఖీలు



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న అమ్రాబాద్ ఎంపీడీఓ వెంకటయ్య

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం పలు హాస్టళ్లను, పాఠశాలలను అధికారులు సందర్శించారు. అచ్చంపేటలోని పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలోని వసతిగృహాన్ని ఆర్డీఓ మాధవి పరిశీలించారు. అలాగే పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ వంట గదిలోని ఆహార పదార్థాలు, కూరగాయలు ఇతర వస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉప్పునుంతలలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీడీఓ వెంకటయ్య, కోడేరు మండల కేంద్రంలోని బాలుర బీసీ వసతి గృహాన్ని, గురుకుల హాస్టల్‌ను తహసీల్దార్ విజయ్‌కుమార్, కొల్లాపూర్ మండలంలోని నార్లాపూర్ సమీపంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తహసీల్దార్ విష్ణువర్ధన్ రావు, కల్వకుర్తి టౌన్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలను తహసీల్దార్ ఇబ్రహీం, పెంట్లవెల్లి మండలంలో కస్తూర్బా పాఠశాలను తహసీల్దార్ జయంతి,లింగాల మండలంలోని మాదాపూర్, కొత్తకుంటపల్లి ప్రాథమిక పాఠశాల, వల్లభాపూర్ యూపీఎస్ పాఠశాలలను మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



అచ్చంపేటలో కూరగాయలు పరిశీలిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు రామచంద్రాపురం, లగ్రహారం తండా, శాంతిగూడెం, గైరాన్ తండా గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు శాఖ ఏఈ జానకి రామ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు గ్రామాల్లో నూతన పంచాయతీ నిర్మాణాలకు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. నాగర్‌కర్నూల్ మండలంలోని నల్లవెల్లి, బిజినేపల్లి మండలంలోని అల్లీపూర్, తెలకపల్లి మండలంలోని గట్టురాయిపాకుల, తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లిలో నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు భూమి చేశారు. తాడూరు మండల కేంద్రంలో రూ.8లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. పీడీ చిన్న ఓబులేసు, ఎంపీడీఓలు లక్ష్మీదేవి, శ్రీనివాసులు, తహసీల్దార్లు రామకృష్ణయ్య, జాకీర్‌అలీ, ఎంపీపీ బండ పర్వతాలు, మండల ప్రత్యేకాధికారి రాంలాల్, నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు

బిజినేపల్లి: ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని పాలెం కేవీకే సమన్వయకర్త డా. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాలెం కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు అధిక డిమాండ్ ఉందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. రామకృష్ణ, డా.ఓ. శైల, డా.ఏ.శంకర్, డా.జ్యోత్స్న, డా.బి. రాజశేఖర్ రెడ్డి, గద్వాల, గట్టు ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

అచ్చంపేట రూరల్: మండలంలోని పల్కపల్లి గుడిబండ క్షేత్రం శివాలయంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. జబర్దస్త్ టీం బుల్లెట్ భాస్కర్, నరేష్, శాంతిస్వరూప్‌తో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, శ్యాంసుందర్, చంద్రకుమార్, అచ్చంపేట అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, శ్రీధర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ కాంప్లెక్స్ పనులకు భూమి పూజ

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర రూ 3.లక్షలతో నిర్మించే కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులకు మంగళవారం ఎంపీడీఓ కృష్ణయ్య భూమి చేశారు. ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, దేవాలయ అధికారి మారుతీరావు, ఏపీఓ నర్సింహా, ఈసీ కిషన్, కార్యదర్శులు ఇబ్రహీం, అర్చకులు దత్తాత్రేయ శర్మ, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు సేవారత్న అవార్డు

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ చత్రునాయక్ 2024 సంవత్సరానికి గాను 'జ్యూరిస్టు' సేవారత్న అవార్డు దక్కింది. మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి, హైకోర్టు మాజీ జస్టిస్ పీఎస్ నారాయణ జస్టిస్ చంద్రయ్యలు చత్రునాయక్‌కు అవార్డు అందజేశారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

చారకొండ: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంతో పాటు తుర్కలపల్లిలో మంగళవారం అంగన్‌వాడీ నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం తుర్కలపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాలలో వసతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గుర్వయ్య గౌడ్, ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, ఎంపీఓ వెంకటేష్, పీఆర్‌డీఈ చంద్రకళ, ఏఈ దివ్యరాణి, నాయకులు వెంకట్‌గౌడ్, బాల్‌రాంగౌడ్, నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.



భూమి పూజచేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

'అటవీశాఖ అధికారుల వేధింపులు ఆపాలి'

మన్ననూర్: అటవిశాఖ అధికారులు వేధింపులు ఆపాలని బాధితులు కోరారు. అలుగు అనే వన్య ప్రాణి స్మగ్లింగ్ కేసులో జైలుకు వెళ్లి కండీషన్ బెయిల్‌పై వచ్చిన నిందితులను అటవీశాఖ అధికారులు వేధిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. నవంబర్ 11వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా మద్దిమడుగు అటవీశాఖ రేంజ్ పరిధిలోని అటవీ సరిహద్దు ప్రాంతంలో అరుదైన వన్యప్రాణి అలుగును కొందరు వ్యక్తులు సేకరించి అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామం వద్ద అక్రమంగా విక్రయిస్తున్న క్రమంలో 6 మందిని అటవీశాఖ సిబ్బంది రెడ్ హైండెడ్‌గా పట్టుకున్నారు. వీరితో పాటు మరో 7 మందిని అదుపులోకి తీసుకొని వన్య ప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉండగా ఎలాంటి సంబంధం లేకండానే తప్పుడు నిర్ణయాలతో జైలుకు వెళ్లిన మాపై దాడులు ఆపకుంటే ఆత్మహత్య చేసుకుంటానని కండీషన్ బెయిల్‌పై వచ్చిన ఆదివాసి చెంచు యువకుడు వీరయ్య హెచ్చరించారు. మద్దిమడుగుకు చెందిన మండ్లి వీరయ్యను మన్ననూర్ చెక్ పోస్టు వద్ద ఒక రూమ్‌లో బంధించి ఘటనలో ఇంకా ఎంత మంది ఉన్నారంటూ అటవీశాఖ అధికారులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి శారీరకంగా వేధించారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు వేధింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు.

స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలి



కొల్లాపూర్: ఆర్ఐడీ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్ఐడీ అల్యుమినీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సాయిప్రసాద్ కోరారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఆర్ఐడీ స్వర్ణోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, మైహోమ్ అధినేత జూపల్లి రామేశ్వర్‌రావు హాజరవుతారని పేర్కొన్నారు. శుక్రవారం ఉత్సవాల ముగింపు సందర్భంగా పెంట్లవెల్లి రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్వహించే మ్యూజికల్ నైట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ తమన్, డ్రమ్స్ వాయిద్యకారుడు శివమణి హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో రిటైర్డ్ డీఆర్‌ఓ మదన్‌మోహన్‌రావు, ఎత్తం శ్రీనివాసరావు, కృష్ణారావు, వేదార్థం మధుసూదన్‌శర్మ తదితరులు ఉన్నారు.

రైస్‌మిల్లు ఎదుట రైతుల ఆందోళన

కోడేరు: వరిధాన్యం తూకంలో మోసాలకు పాల్పడుతుండటంతో మంగళవారం రైతులు రైస్‌మిల్లు ఎదుట ఆందోళన చేపట్టారు. మండలంలోని బాడిగదిన్నె గ్రామానికి చెందిన రైతు బైరపోగు బాలపీరు వరిధాన్యం 213 బస్తాలకు మొత్తం 85 క్వింటాళ్ల 20 కిలోలు తూకం అయ్యాయి. కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామ సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లుకు తీసుకెళ్లి విక్రయించగా అక్కడ 62 క్వింటాళ్లు ఉన్నట్లు మిల్లు యజమాని రశీదు ఇచ్చాడు. దీంతో కంగుతిన్న బాలపీరు మిల్లు యజమానితో వాగ్వాదానికి దిగాడు. దీంతో గ్రామానికి చెందిన కొంత మంది రైతులతో కలిసి రైస్‌మిల్లు ఎదుట ఆందోళన నిర్వహించారు. అక్కడే ఉన్న యజమాని తూకంలో పొరపాటు జరిగిందని చెప్పడంతో శాంతించారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు

లింగాల: నిబంధనలు ఉల్లంఘించొద్దని ఏఓ అనిల్ ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ఫర్టిలైజర్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాపుల నిర్వహణపై డీలర్లకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో ఏఈఓలు రవికుమార్, భరత్‌కుమార్, శివానందు, మండలంలోని ఫెర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి

కల్వకుర్తిరూరల్: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్‌ముదిరాజు, అనీల్, రమేష్‌గౌడ్, దారమోని గణేష్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కారు దగ్ధం

మన్ననూర్: శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్ సమీపంలోని కుంచోని మూల వద్ద కారు దగ్ధమైన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం కారు దగ్ధమవుతున్న విషయాన్ని పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అమ్రాబాద్ సీఐ శంకర్ నాయక్, ఎస్ఐ రజిత ఘటన స్థలాన్ని పరిశీలించారు. అమ్రాబాద్ అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అమ్రాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో పుష్పయాగం



బిజినేపల్లి: మండలంలోని వట్టెం శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం అంగరంగ వైభవంగా పుష్పయాగం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు కూచుకుళ్ల మనోహర్‌రెడ్డి, వసుంధర కైంకర్యంతో ఘనంగా పుష్పయాగం పూర్తిచేశారు. కార్యక్రమాన్ని వీక్షించడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాపరెడ్డి, కొర్ర చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, గుబ్బ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం బోల్తా: ముగ్గురికి గాయాలు

తిమ్మాజిపేట: జడ్చర్ల–తిమ్మాజిపేట ప్రధాన రహదారిపై మంగళవారం అదుపుతప్పి డీసీఎం బోల్తా పడిన ఘటనలో ముగ్గురి వ్యక్తులకు గాయాలైన ఘటన చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎదిరేపల్లి తండా నుంచి పత్తి లోడ్ నింపుకొని జడ్చర్లలోని పత్తి కొనుగోలు కేంద్రానికి వెళ్తున్నారు. మార్గ మధ్యలో తిమ్మాజిపేటకు సమీపంలో ప్రధాన రహదారిపై ఆకస్మాత్తుగా డీసీఎం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రైతులు గోగ్యా, జిజు, డ్రైవర్ తుల్జాకు గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం జడ్చర్ల ఆస్పత్రికి తరలించారు.

మాలల సింహగర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మంగళవారం రోజు అంబేద్కర్ విగ్రహం ఎదుట పీవీరావు మాల మహానాడు జాతీయ నాయకులు మూలే మేగారాజు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మాల సింహగర్జన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే మాలల సింహగర్జనకు మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని విడుదల చేశారు. గోవురాజు, మిద్దె వెంకటేష్, లాలు, దత్తు, వెంకటస్వామి, తైలం శ్రీను, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, కురుమూర్తి, శేఖర్, పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మాలల సింహగర్జనకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను మండల మాల మహానాడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఆలూరి పెద్ద వెంకటేష్, కమిటీ గౌరవ అధ్యక్షుడు పాత్కుల రామ చంద్రయ్య, వెంకటయ్య, బాల్‌రాం పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక అంబేద్కర్ కూడలిలో హలో మాల చలో హైదరాబాద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. మంతటి పురుషోత్తం, మేడ సాయిలు, మండల శ్రీనివాసులు, జక్క ప్రభాకర్, మధు, శరత్, అర్జున్, చంద్రమౌళి మహిళలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణోత్సవం



నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక రాంనగర్ కాలనీలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యావచనం, కంకణధార, యజ్ఞోపవితం, జిలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, పుష్పయాగం, వేదాశీర్వచనం తదితర కార్యక్రమాలను చేపట్టారు. భక్తులకు అల్పాహారాన్ని అందించారు. అర్చకులు కందడై వరదరాజన్ ఐయ్యంగర్, శ్రీనివాసాచార్యులు, కరుణ, పద్మావతి, శ్రావన్‌కుమార్, అర్థంరవీందర్, బాలాసాగర్ తదితరులు పాల్గొన్నారు.